# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 15-03-2015

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రూ. 15 వేల కోట్ల రుణం అందించడానికి పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ (పి.ఎఫ్.సి) ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సమక్షంలో పి.ఎఫ్.సి సిఎండి. యంకె.గోయల్, తెలంగాణ జెన్కో సిఎండి. డి.ప్రభాకర్ రావులు ఆదివారం క్యాంపు కార్యాలయంలోయం.ఓ.యు. పై సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమంలో పిఎఫ్సి సిఎండి.యంకె. గోయల్, డైరెక్టర్ అగర్వాల్, జిఎం టి.కె.సింగ్, తెలంగాణ జెన్కో డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా మణుగూరులో ఏర్పాటు చేస్తున్న 1080 మెగావాట్ల భద్రాది ప్లాంట్ కు, నల్లగొండ జిల్లా దామరచర్లలో నెలకొల్పే 4,400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కు ఈ రుణం ద్వారా లభించిన నిధులను ఖర్చు చేస్తారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు రుణంపై వడ్డీని 12 నుండి 11.5 శాతానికి తగ్గిస్తున్నట్లు పిఎఫ్సి ప్రకటించింది. దీనివల్ల తెలంగాణ జెన్కోకు 300 కోట్లకు పైగా మేలు జరుగుతుంది.

---

సిపిఆర్ఓ టు సిఎం.